ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు జలంధర్‌లో పర్యటించి నషా ముక్త్ పంజాబ్ యాత్రలను ప్రారంభింస్తారు.

2. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నావికాదళ ఆధునీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

3. భారత, అమెరికా దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలపడుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

4. ఆసియా క్రీడల్లో భారత్ ఈరోజు 3 స్వర్ణాలు సాధించి మొత్తం 9 స్వర్ణాలతో పతక పట్టికలో ఎనిమిదవ స్థానంలో కొనసాగుతోంది.

------------------------

**Amithshah Punjab**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేడు పంజాబ్‌లో పర్యటిస్తారు. జలంధర్‌లో నషా ముక్త్ పంజాబ్ యాత్రలను జెండా ఊపి ప్రారంభింస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారు . ఈ నెల 18న పఠాన్‌కోట్‌లో బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రారంభించిన ఈ యాత్రలు, కేవలం 13 రోజుల్లోనే రాష్ట్రంలోని మొత్తం 117 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4,000 కిలోమీటర్ల మేర సాగింది. . పంజాబ్‌లో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాతం ద్వారా భద్రతను కఠినతరం చేయడంతో పాటు, యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు అవగణ కార్యక్రమాలు చేపడుతున్నాయి.

**NSD**

---------------------------

**Rajnath**

భారతీయ  నావికాదళానికి 2026 ఒక చారిత్రాత్మక సంవత్సరమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. ఈ సంవత్సరంలో 18 యుద్ధనౌకలను కమిషనింగ్ చేసే ప్రణాళికలు ఉన్నాయని వెల్లడించారు. న్యూఢిల్లీలో భారత నావికాదళం నిర్వహించిన ద్వివార్షిక కమాండర్స్ కాన్ఫరెన్స్ రెండో సంచికనుద్దేశించి ప్రసంగిస్తూ...రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా నావికాదళం చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. నేడు భారత నావికాదళ యుద్ధనౌకల ఉత్పత్తి వ్యవస్థ అంతర్జాతీయ ప్రమాదాలకు దీటుగా నిలుస్తోందని రక్షణ మంత్రి చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నావికాదళ ఆధునీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో భారత కీలకపాత్ర పోసిస్తునాదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**SHIVRAJ - ELECTORAL ROLL**

నవీకరించిన ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి ఆత్మ లాంటిదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో అర్హత లేని పేర్లు చేరితే ఎన్నికల ప్రక్రియ పవిత్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ మరణించిన వారి పేర్లను తొలగించడంలో, అర్హులైన పౌరులు మాత్రమే ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంలో ఎటువంటి అభ్యంతరం ఉండకూడదని తెలిపారు.

**Byte - Shivraj Singh Chouhan**

**NSD**

---------------------------

**FM SITHARAMAN DOHA**

ఖతార్‌తో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ఖతార్ వ్యాపారవేత్తలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కోరారు. దోహాలో జరిగిన ఖతార్ బిజినెస్‌మెన్ అసోసియేషన్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 94.5

బిలియన్ డాలర్లకు పైగా నమోదైన రికార్డు స్థాయి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలాగే, ఖతార్ విదేశీ వాణిజ్య శాఖ మంత్రి డాక్టర్ అహ్మద్ బిన్ మొహమ్మద్ అల్-సయ్యద్‌తో సమావేశమై మౌలిక సదుపాయాలు, ఆహార భద్రత, ఫార్మాస్యూటికల్స్, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఖతార్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి వాగ్దానాన్ని అమలు చేయడం, FTA చర్చలను వేగవంతం చేయడం వంటి కీలక అంశాలపై ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి.

**NSD**

---------------------------

**PM-SANSKRIT QUOTE**

విధులను నిబద్ధతతో నిర్వర్తించడం ద్వారానే పరిపూర్ణతను సాధించవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఒక సంస్కృత శ్లోకాన్ని పంచుకుంటూ.. తమ విధులను శ్రద్ధగా నిర్వర్తించేవారు, అంకితభావంతో , నిజాయితీతో కూడిన చర్యల ద్వారా అత్యున్నత పరిపూర్ణతను ఎలా పొందవచ్చో తెలుసుకోవచ్చన్నారు.

**NSD**

---------------------------

**SHAH-BHOPAL VISIT**

కేంద్ర హోం, శాఖ మంత్రి అమిత్ షా అక్టోబర్ 3న భోపాల్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా భేల్ దసరా మైదానంలో రాష్ట్ర స్థాయి గోపాలక సదస్సునుద్దేశించి ప్రసంగించడంతో పాటు, కొత్త క్రిమినల్ చట్టాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రారంభిస్తారు. అలాగే భౌరి సమీపంలో ఐసర్ క్యాంపస్‌కు శంకుస్థాపన చేసి, అక్కడ స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఉజ్జయిన్‌లో డైరీ ప్లాంట్, భోపాల్‌లో ప్రాసెస్డ్ మిల్క్ ప్రొడక్ట్స్ ప్లాంట్‌తో సహా పలు డైరీ, మౌలిక వసతుల ప్రాజెక్టలను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి 11 జిల్లాల నుంచి 35 వేలకు పైగా పశుపోషకులు, డైరీ సహకార సంఘం సభ్యులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

**NSD**

---------------------------

**REV MEA BRIEFING**

ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ప్రసంగంలో జమ్ముకశ్మీర్‌పై టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయిప్ ఎర్డోగన్ చేసిన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.., ఇది భారత్ సార్వభౌమత్వానికి సంబంధించిన విషయమని, దీనిపై ఎవరికి జోక్యం చేసుకునే హక్కు లేదని స్పష్టం చేశారు.

**బైట్ – రణదీర్ జైస్వాల్**

**NSD**

----------------------------

**GOYAL-ROUNDTABLE**

భారత, అమెరికా దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలపడుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. అమెరికాలోని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మ్యానుఫ్యాక్చరర్స్ నిర్వహించిన బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ, భారతదేశంలో విస్తరిస్తున్న పారిశ్రామిక రంగాన్ని, నైపుణ్యంతో కూడిన శ్రామిక శక్తిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్  లో చిన్న ,మధ్యతరహా పరిశ్రమలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి, అలాగే ఆధునిక తయారీ రంగంలో సంయుక్తంగా పెట్టుబడులు పెట్టడానికి అమెరికన్ తయారీదారులను మంత్రి ఆహ్వానించారు. ఈ సహకారం రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తుందని  సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**GOYAL-G20 MEET**

అమెరికాలోని మిల్వాకీలో ఈరోజు, రేపు జరిగే జీ20 వాణిజ్య మంత్రుల సమావేశంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ పాల్గొంటారు. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ ఆహ్వానం మేరకు జరుగుతున్న ఈ సమావేశం లో భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలను ముందుకు తీసుకెళ్లడంపై చర్చలు జరుపుతారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 5 వరకు అమెరికాలో పర్యటిస్తున్న గోయల్, ప్రపంచ వాణిజ్య సంస్థ కేంద్రంగా

వాణిజ్య వ్యవస్థను బలోపేతం చేయడంపై జీ-20 దేశాలతో చర్చిస్తారు. మిల్వాకీ, చికాగోలలో పర్యటించే ఆయన తయారీ, వినియోగ వస్తువులు, వ్యవసాయ వ్యాపారం, రిటైల్ , టెక్నాలజీ రంగాలకు చెందిన ప్రముఖ అమెరికన్ కంపెనీల సీఈవోలతో సమావేశమవుతారు.భారత్‌లో తయారీ , పెట్టుబడి అవకాశాలను, భారతీయ సంస్థలతో భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి అమెరికన్ కంపెనీలను ఆహ్వానిస్తారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెప్టెంబర్ 18న రష్యా, ఇరాన్ లపై ఆంక్షల చట్టంపై సంతకం చేసిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది.

**NSD**

----------------------------

**JAISHANKAR-FOOD CRISIS**

ఉక్రెయిన్, గల్ఫ్ ఘర్షణలతో రాబోయే నెలల్లో తీవ్ర ఆహార సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ హెచ్చరించారు. ఆసియా సొసైటీ కార్యక్రమంలో మాట్లాడుతూ, నల్లసముద్రం గుండా ప్రధాన ఎగుమతిదారుల నుండి ధాన్యపు రవాణాకు అంతరాయం కలగడం , ఎరువుల కొరత ఆహార భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తాయని జైశంకర్ పేర్కొన్నారు. చమురు సరఫరాలకు అంతరాయం తో ధరలను పెంచుతున్నందున ఇంధన మార్కెట్ సంక్షోభంలో ఉందని విదేశాంగ మంత్రి తెలిపారు. ఇంధన, ఆహార, ఎరువుల , ఆర్థిక ఒత్తిధుల సంయుక్త ప్రభావం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు చాలా భారంగా మారుతోందని మంత్రి  హెచ్చరించారు.

**NSD**

----------------------------

**BJP - CONGRESS**

కాంగ్రెస్ పార్టీ ప్రాంతం, భాష, కులం ఆధారంగా ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తోందని బీజేపీ ఆరోపించింది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది మాట్లాడుతూ...

కాంగ్రెస్ హిందువులను దక్షిణాది, ఉత్తరాదిగా విడగొట్టడానికి ప్రయత్నిస్తోందని, దేవుళ్లను సైతం విభజించే స్థాయికి చేరిందని ఆరోపించారు.

**NSD**

---------------------------

**Jammu Kashmir**

జమ్మూ కాశ్మీర్‌లోని బద్గామ్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో లష్కరే తోయిబా ఉగ్రవాది హతమయ్యాడు. మృతుడిని లష్కరే తోయిబా టాప్ కమాండర్ ఫౌజీ మూసాగా గుర్తించారు. బద్గామ్‌లోని యూస్‌మార్గ్ సమీపంలోని కొరాగ్‌లో ఆర్మీ, పోలీసులు, CRPF సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు భారత సైన్యానికి చెందిన చినార్ కార్ప్స్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది.

**NSD**

---------------------------

**IMD - EVE WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, కారైకాల్,ఈశాన్య రాష్ట్రాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న మూడు నుంచి నాలుగు రోజుల పాటు రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి ,కారైకాల్ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కోస్తా ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

---------------------------

**MEN'S CRICKET**

మూడు వన్డే మ్యాచ్‌ల క్రికెట్ సిరీస్‌లో భాగంగా గువాహటిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో జరిగే రెండో వన్డేలో ఈరోజు భారత్, వెస్టిండీస్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది. తిరువనంతపురంలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల

తేడాతో విజయం సాధించిన భారత్, సిరీస్‌లో తమ ఆధిక్యాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

---------------------------

**ASIAN GAMES - SQUASH\WRESTLING**

జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ ఈ రోజు మూడు స్వర్ణలు గెలుచుకుంది. భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు ఫైనల్స్ లో చైనాను 238-234 తేడాతో ఓడించి భారత్ స్వర్ణ పతకం సాధించింగా.. తెలంగాణకు చెందిన చికితారావు, మహారాష్ట్రకు చెందిన రాజేశ్‌ల ద్వయం కాంపౌండ్ ఆర్చరీ మిక్స్ డ్ విభాగం ఫైనల్ పోటీలో దక్షిణ కొరియాను ఓడించి స్వర్ణ పతకం సాధించారు.

2023 హాంగ్‌జౌ ఆసియా క్రీడలలోనూ భారత్ ఇదే విభాగంలో స్వర్ణం గెలుచుకుంది. ప్రస్తుతం భారత్ 9 స్వర్ణాలు, 21 రజతాలు, 27 కాంస్యాలతో కలిపి మొత్తం 57 పతకాలతో ఎనిమిదవ స్థానంలో నిలిచింది. మరో వైపు మహిళల స్క్వాష్ జట్టు సింగపూర్‌పై 2-0 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ఇక మెన్స్ గ్రీకో-రోమన్ రెజ్లింగ్‌లో, 87 కేజీల విభాగంలో సునీల్ కుమార్ తజికిస్తాన్ ఆటగాడిపై విజయం సాధించి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, కేంద్ర క్రీడాశాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అభినందలు తెలిపారు.

**NSD**

---------------------------

**TRIPTI** **MP-II**

**30.09.2026**

**GOYAL-G20 MEET**

Commerce and Industry Minister Piyush Goyal will attend the G20 Trade Ministers’ Meeting in Milwaukee, Wisconsin, today and tomorrow. The meeting is being held at the invitation of the United States Trade

Representative, Jamieson Greer.

During his visit to the United States, Mr Goyal will also hold discussions with his US counterpart on advancing negotiations for the India-US Bilateral Trade Agreement. The Commerce Ministry said the talks will focus on finalising an interim deal in line with the Joint Statement issued on the 7th of February this year.

Mr Goyal is on a US visit from September 29th to October 5th. At the G20 meeting, India is expected to engage with member countries on strengthening a rules-based, open, inclusive and transparent multilateral trading system, with the World Trade Organization at its core. The minister will also hold bilateral meetings with his counterparts on the sidelines of the G20 meet.

During his visit to Milwaukee and Chicago, Goyal is scheduled to meet chief executives of leading American companies from sectors including manufacturing, consumer goods, agri-business, retail and technology. He will also participate in discussions with businesses, startups and innovative companies.

The Commerce Ministry said Goyal will highlight opportunities in India as a manufacturing and investment destination and invite American companies to deepen their partnerships with Indian enterprises.

The visit comes amid ongoing trade discussions between India and the United States and is expected to further strengthen bilateral trade and investment ties.

The United States holds the G20 presidency this year. US President Donald Trump is scheduled to host the G20 Summit on December 14th and 15th in Doral, Florida.

Mr Goyal’s visit also assumes significance following President Trump’s signing of the Sanctioning Russia and Iran Act on September 18th. The legislation authorises the US President to impose tariffs of up to 100 percent on countries purchasing Russian oil and gas, including India and China.

**<<>> PTI/ 0735**

**TRIPTI DP-II 30.09.2026**

**ASIAN GAMES - SQUASH\WRESTLING**

India’s Women’s Squash team reached the Asian Games semifinals with a 2-0 win over Singapore today, assuring a medal for the country. Tanvi Khanna beat Au Yeong Wai Iynn 11-6, 4-11, 15-13, 11-1 before Anahat Singh defeated Au Yeong Wai Yhann 11-7, 11-3, 11-4. Veteran Joshna Chinappa did not need to play. India will face its Semifinal opponent at Nagoya Kinjo

Futo Arena tomorrow. India had topped Pool C after wins over China, Japan and Iran.

In Men's Greco-Roman Wrestling, Sunil Kumar advanced to the Semifinals of 87 kg category today after defeating Tajikistan's Muhammad Sultonzoda 9-0 by technical superiority in the first period. The 2023 Hangzhou bronze medalist dominated the bout and sealed victory with consecutive gut-wrench moves after Sultonzoda was placed in the par terre position. Sunil is likely to face Japan's Taizo Yoshida in the Semifinals. However, in the Women's 68 kg round of 16, Nisha Dahiya lost to North Korea's Pak Sol Gum.

**<><><>NANDINI/PTI/0847**

**TRIPTI** **MP-I**
**30-09-2026**

**PM-SANSKRIT QUOTE**

Prime Minister Narendra Modi has said that the highest perfection can be attained by devoting oneself to the duties. Sharing a Sanskrit quote, Mr Modi highlighted that those who diligently perform their duties should learn how the highest state of perfection can be attained through dedicated and sincere action.

**<><><>ABHINAV/AKSHIT 0844**

**TRIPTI::AARTI** **MP-I**
**30.09.2026**
**SHAH-BHOPAL VISIT**

Union Home and Cooperation Minister Amit Shah will visit Bhopal on October 3. During his visit, he will address a state-level Gopalak Conference at the BHEL Dussehra Ground and inaugurate an exhibition on the new criminal laws. He will also lay the foundation stone of the IISER campus near Bhauri and unveil a statue of Swami Vivekananda there. Several dairy and infrastructure projects will also be launched, including a dairy plant in Ujjain and a processed milk products plant in Bhopal. The foundation stone of the Bhopal Western Bypass will also be laid. More than 35 thousand livestock farmers and dairy cooperative members from 11 districts are expected to attend the programme.

Chief Minister Dr. Mohan Yadav discussed Mr. Shah's proposed visit

with the Chief Secretary and senior officials at a meeting held at the Mantralaya yesterday.

**ABHINAV GOEL,BHOPAL, MAIL, 0757**

**TRIPTI DP-II 30.09.2026**
**GOYAL-ROUNDTABLE**

Commerce and Industry Minister Piyush Goyal has said that India and the United States are witnessing strong momentum in their economic ties.

Addressing a Business Roundtable convened by the National Association of Manufacturers in the United States, the Commerce Minister highlighted India’s expanding industrial base and skilled workforce. Mr Goyal also invited American manufacturers to explore opportunities to deepen their presence in India, partner with Indian small and medium enterprises, and co-invest in advanced manufacturing. In a social media post, Mr Goyal said, such cooperation would help build resilient supply chains and create value for both the Indian and US economies.

**SHIWAM/NET/1016**

**<><><>**

Defence Minister Rajnath Singh has described 2026 as a historic year for the Indian Navy with plans for the induction or commissioning of 18 warships during the year. Addressing the second edition of the Indian Navy's biannual Commander's Conference 2026 in New Delhi, Mr Singh said that the developments reflected the growing maturity of India’s domestic naval shipbuilding ecosystem. Underlining the Navy's efforts towards achieving self-reliance in the defence sector, Defence Minister emphasised that the Indian Navy’s warship production ecosystem is now meeting global benchmarks.

Highlighting the government’s commitment to the modernization of the Navy under the leadership of the Prime Minister Narendra Modi, Mr Singh stated that the Indian Navy serves as a strategic anchor in the vision of Viksit Bharat 2047.

**<><><>**

In Jammu and Kashmir, a top Lashkar-e-Taiba terrorist was killed in an encounter with security forces in Budgam district yesterday evening. The

terrorist was identified as Fauzi Musa, a top Lashkar-e-Taiba commander. In a social media post, the Indian Army's Chinar Corps said the operation was carried out jointly by the Army, police and the Central Reserve Police Force (CRPF) in Korag, near Yousmarg in Budgam. Musa, who was wanted for his involvement in several attacks in Jammu and Kashmir. He escaped an encounter in the Yousmarg hills on September 5, in which his close aide, Yasir, was killed.

**<><><>**

Home Minister Amit Shah is visiting Punjab today to flag in 'Nasha Mukt Punjab Yatras' in Jalandhar. The Home Minister will also a gathering on the occasion. The Yatras, which were launched by BJP President Nitin Nabin on 18th of this month from Pathankot, have covered a distance of 4,000 kilometers in all the 117 Assembly Constituencies in 13 days. The objective of Yatras was to transform the fight against drugs in Punjab into a people's movement.

**<><><>**

**BISHAL DP-II 30.09.2026**

**FM SITHARAMAN DOHA**

Finance Minister Nirmala Sitharaman has urged Qatari businesses to actively explore trade and investment partnerships with India and further strengthen bilateral economic ties.

Addressing a business roundtable of the Qatari Businessmen Association in Doha, she highlighted India’s strong economic growth, rising investment and record gross FDI inflow of over 94.5 billion US dollars in FY 2025-26. She also noted Japan Credit Rating’s recent upgrade of India’s long-term issuer rating.

Earlier, the Finance Minister met Qatar’s Minister of State for Foreign Trade Dr Ahmad bin Mohammed Al-Sayed. They discussed investment opportunities in infrastructure, food security, pharmaceuticals, petrochemicals, education, healthcare and start-ups.

Ms Sitharaman stressed the importance of restoring normal trade with Qatar and other Gulf countries, including unimpeded maritime navigation and commerce through the Strait of Hormuz.

The two sides also discussed implementation of Qatar’s 10-billion-dollar investment commitment, establishment of a Qatar Investment Authority office in India, and accelerated engagement on the Bilateral Investment Treaty and Free Trade Agreement negotiations.

**<><><>SHIWAM/NET/1143 HRS**

**BISHAL DP-1 30.09.2026**

**BJP - CONGRESS**

The BJP has alleged that the Congress is attempting to divide people based on region, language and caste. Reacting to, Telangana CM Revanth Reddy's remarks on Hindu deities, BJP Spokesperson, Sudhanshu Trivedi alleged that the Congress is trying to split Hindus into South and North. Addressing a press conference at Party headquarter in New Delhi today, party spokesperson, Sudhanshu Trivedi alleged that the Congress has gone to the extent of dividing even the gods.

(**Byte - Sudhanshu Trivedi)**

**DIPENDRA/1200**

**BISHAL DP-1 30.09.2026**

**SHIVRAJ - ELECTORAL ROLL**

Senior BJP leader and Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has said that a clean and updated electoral roll is the soul of democracy. Talking to reporters in New Delhi today, Mr. Chouhan said that the integrity of the electoral process could be compromised if incorrect or ineligible names are included in the voters' list. Mr. Chouhan questioned the Opposition's allegations regarding electoral irregularities. He said, there should be no objection in removing the names of those who have passed away and ensuring that only eligible citizens are included in the voter list.

(**Byte - Shivraj Singh Chouhan)**

**<><>DIPENDRA/1116**

**BISHAL DP-1 30.09.2026**

**SHAH-MANDAVIYA CONGRATULATIONS**

Home Minister Amit Shah today congratulated Indian Women Archery Team for winning a gold medal at the Asian Games 2026. In a social media post, Mr Shah said that with their stellar performance, the world witnessed India's chiseled focus on its goal, firmly resolved to remain victorious under immense pressure. Rejoicing the team's victory, he also wished for more winning sprees ahead in the ongoing games.

Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya congratulated Sahil Rajesh Jadhav and Chikitha Taniparthi on winning the Gold Medal in the Compound Mixed Team event at Asian Games 2026. In a social media post, he underscored the victory, a monumental one that also secures an LA28 Olympics quota for India.

**ABHINAV/DIPENDRA 1045 HRS**

**REV MEA BRIEFING**

India has rejected the unwarranted references made by Turkish President Recep Tayyip Erdoğan on Jammu and Kashmir during his UNGA address. Briefing media in New Delhi today, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that this is matter pertaining to India’s territorial integrity and sovereignty and no external party has any locus standi on the issue.

**(BYTE-RANDHIR JAISWAL)**

On the IBSA statement, Mr Jaiswal noted that a meeting at the level of foreign ministers was held between India, Brazil and South Africa on the sidelines of the UN General Assembly in New York. He added that after the meeting, the three countries have come out with a joint statement wherein the collective view of the three countries has been put together. Mr Jaiswal pointed out that there are several economic issues, development issues, and certain political issues that have been reflected. He said India stands for a two-state solution, as far as its own point of view on Palestine is concerned.

**(BYTE-RANDHIR JAISWAL)**